# జాన్సన్ నాయక్‌ను గెలిపించాలి



వివరాలు సేకరిస్తున్న సీనియర్ నాయకులు వేణుగోపాలచారి, పూర్ణచందర్ నాయక్

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 28 : ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాలచారి, పూర్ణచందర్ నాయక్ కోరారు. మంగళవారం సిరికొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బోథ్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, సునీల్, విజయ్, దినేశ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి గెలువాలని ప్రత్యేక పూజలు

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 28 : సిరికొండలోని శివాలయంలో మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ గెలువాలని బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, బిక్కు, పిట్ల విజయ్, భీంరావ్, పోశెట్టి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



సొనాల: ఎంపీపీ తుల శ్రీనివాస్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

సొనాల, నవంబర్ 28 : బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అభివృద్ధి అంటేనే కేసీఆర్ అనే నమ్మకంతో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ సమక్షంలో సొనాల మండలం గుర్రాల తండా గ్రామానికి చెందిన 40మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీపీ తుల శ్రీనివాస్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నాయకులు రోహిదాస్, అభిలాష్, సుధీర్ రెడ్డి, హరీశ్, అమృత్ రావ్, నరేందర్, సోమన్న, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఎదులాపురం, నవంబర్ 28 : ఈ నెల 30వ తేదీన ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారం ముగిసిందని, ఇకపై ఎలాంటి ప్రచారాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. అలా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇతర నియోజకవర్గాల నుంచి ఇక్కడికి వచ్చి ప్రచారం చేసిన వారిపై ప్రత్యేగా నిఘా ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు, ప్రత్యేక బృందాలు జిల్లాలో తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. జిల్లా 4,48,374 మంది ఓట్లు ఉన్నారని ఇందులో 2,19,291మంది పురుషులు, 2,29,074 మంది మహిళలు, థ్రడ్ జండర్ 9 మంది ఉన్నారు. జిల్లాలో 592 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గురువారం ఉదయం 5 నుంచి 7 గంటల లోపు మాక్‌పోలింగ్ నిర్వహించుకోవాలన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును నియోగించుకోవాలన్నారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో రూ.కోటి 56 లక్షల నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు.

# పటిష్ట బందోబస్తు ఏర్పాటు

ఎదులాపురం, నవంబర్ 28 : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి సమగ్ర సూచనలతో కూడిన పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఈ నెల 30న ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 8 కంపెనీల కేంద్ర బీఎస్ఎఫ్ బలగాలు, 550 మంది మహారాష్ట్ర హోంగార్డులు, జిల్లాలోని సివిల్, ఆర్మ్‌డ్ పోలీసులు, హోంగార్డు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్ ,క్విక్ రియాక్షన్ టీం, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నికల నియమావళిని ప్రణాళికంగా అమలు పరుస్తున్నామని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం ,ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీ సమాజానరావు, డీఎస్పీలు ఉమేందర్, నాగేందర్, సీఐ, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.




ఎదులాపురం: ఓటు అభ్యర్థిస్తున్న దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్



జైనథ్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న
- ప్రచార సభకు వేల సంఖ్యలో జనం



ఆదిలాబాద్: రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న


ఆదిలాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ నియోజకవర్గం తొమ్మిదిన్నర సంవత్సరాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించాలని ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న కోరారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించిన ప్రచార ముగింపు సభకు హాజరయ్యారు. డైట్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీకి 15 వేల మంది తరలిరాగా పలు వీధుల గుండా నాయకులు, కార్యకర్తలు గులాబీ జెండాలు, కండువాలతో నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో రూ.5350 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి కోసం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రత్యేక ప్యాకేజీ అమలు చేస్తామని తెలిపారు. రెండు ఐటీ కంపెనీల్లో యువత ఉపాధి పొందుతున్నారన్నారు. విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వ్యవసాయ, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలు ప్రారంభిస్తున్నామన్నారు. చనాక-కొరాట ప్రాజెక్టు ద్వారా 50 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, అన్ని వర్గాల ప్రజల కోసం కమ్యూనిటీ హాళ్లు, సంఘ భవనాలు నిర్మించినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో జిల్లాలో ప్రజల ఉపాధి మెరుగుపడిందన్నారు. బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై 11 వేల మంది యువత ఇప్పటికే గులాబీ కండువా కప్పుకున్నారని, మహిళలు, స్థానికుల ఎక్కువగా సంఖ్యలో పార్టీ చేరారు.

## మీ రుణం జన్మలో తీర్చుకోలేను

నియోజకవర్గ ప్రజలు ఇప్పటికే తనను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారి రుణం ఈ జన్మలో తీర్చుకోలేనని ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, అందరి సమస్యలు పరిష్కరించే వ్యక్తిగా తనకు గుర్తింపు ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు తాను చేసిన సేవలను గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించి మరింత అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని వేడుకున్నారు. రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తామంటూ. రైతుబంధుని ఆపిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. స్థానిక కాంగ్రెస్ అభ్యర్థిని కుక్కర్, లిక్కర్ బాబుగా అని మహిళలపై ఆయనకు కనీస గౌరవం లేదన్నారు. బీజేపీ మోసాకారి పార్టీ అని మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ. 15 లక్షల జమ చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారని, సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పి రూ.1200 పెంచారని, ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తామని మోసం చేశారన్నారు. మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న రెండు పార్టీలకు ఈ ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు యూనిస్ అక్బానీ, రోకండ్ల రమేశ్, జహీర్ రంజానీ, ఆశన్న, శివకుమార్, రమేశ్ పాల్గొన్నారు.

## గ్రామాల రూపురేఖలు మారాయి

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 28: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల రూపు రేఖలు మారాయని ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. మావలతో పాటు బట్టిసావర్గం, వాగాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న మాట్లాడుతూ హనుమాన్ ఆలయం లేని ఊరు ఉండదు, సంక్షేమ పథకం అందని ఇల్లు ఉండదన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే మూడోసారి బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టనున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ మోసపూరిత హామీలు నమ్మవద్దని, కారు గుర్తు సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు రక్ష అని స్పష్టం చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నల్ల వనిత, ఎంపీపీ సంగీత, సర్పంచ్ ప్రమీల, ఎంపీటీసీలు మయూరి, నాయకులు నల్ల రాజేశ్వర్, రాగం గోవర్ధన్, ఎవన్, ఉమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



ఆదిలాబాద్: రోడ్ షోలో జై బీఆర్ఎస్ అంటూ నినాదం చేస్తున్న ప్రజలు

## జోగు రామన్నకు మద్దతు ఇవ్వాలి

ఎదులాపురం, నవంబర్ 28 : అన్ని వర్గాల ప్రజల సంతోషం కోరే మనిషి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకే మద్దతు ఇచ్చి గురువారం నిర్వహించే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్ కోరారు. కలెక్టర్‌చౌక్‌లో దుర్గం ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ సభ్యులు దయానంద్ కాంబ్లే, జబడే బాబాసాహెబ్, అనిల్‌సాల్వే, గంగారాం బోర్కర్, సూరజ్ సోన్ కాంబ్లే, మహేందర్, కావేటి మోహన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే దళిత సంఘాల మద్దతు

ఎదులాపురం, నవంబర్ 28 : ప్రజా సంక్షేమ కోసం, దళితుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మరిచిపోము అని, బీఆర్ఎస్‌కు దళిత సంఘాల మద్దతు ఉంటుందని నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్ అన్నారు. బీఆర్ఎస్ నిర్వహించిన భారీ బహిరంగ ర్యాలీకి దళిత సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. డైట్ మైదానంలో దళిత సంఘం నీలి జెండాను చేతపట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు జోగు మహేందర్, దళిత సంఘాల నాయకులు రాజారెడ్డి, దుర్గం నారాయణ, గంగారాం, దయానంద్‌కాంబ్లే, సాంబాజీ పవార్, అనిల్, పాల్గొన్నారు.

## జైనథ్ మండలంలో..

జైనథ్, నవంబర్ 28 : మండలంలోని బాలాపూర్, జైనథ్, బెల్లూరి, మాకోడ, కోరట, మేడిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవన్న, వినోద్ యాదవ్, నాయకులు గడ్డం జగదీశ్ రెడ్డి, గణేశ్ యాదవ్, బాలాజీ, మహేశ్, రూపేశ్ పాల్గొన్నారు.